తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
5 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :

# ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

- **వరంగల్ అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి**




**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 4(జనం సాక్షి):** ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈఓ రామిరెడ్డి తో కలసి ఎంపీటీసీ, జెడ్పి టి సి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు, ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వాలు రిటర్నింగ్ అధికారుల డైరీలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు పీపుల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం



**నర్సంపేట/వరంగల్ ప్రతి నిధి, అక్టోబర్ 4 (జనం సాక్షి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ శనివారం సాయంత్రం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలియడంతో నర్సంపేట డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.. నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి స్వగృహమైన హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసం వద్ద శని వారం రాత్రి 9.00 గంటల నుండి పార్థీవదేహాన్ని ప్రజలు,అభిమానుల సందర్శనార్థం ఉంచగా పలువురు నాయకులు అధికారులు పరామర్శించి సంతాపం తెలిపి ఎమ్మెల్యే దొంతికి సానుభూతిని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం హన్మకొండలోని పద్మాక్షమ్మ గుట్ట పక్కన గల శివముక్తి ధామ్ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

## చెల్లని బీసీ జీవోతో కాంగ్రెస్ ఎన్నికల ప్రకటన

- ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు
- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపణ

వార్త మెయిన్ 7లో


## జాతీయ సమైక్యత శిబిరానికి లాల్ బహదూర్ కళాశాల క్యాడేట్స్ ఎంపిక



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 4(జనంసాక్షి):** స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి 10వ తెలంగాణ బెటాలియన్ ఆర్మీ వింగ్ నుండి బీహార్ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక నగరం మోహితరీ జిల్లాలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ జాతీయ సమైక్యత శిబిరం కు ముగ్గురు క్యాడేట్స్ వెళ్లినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ అరుణ డిహెచ్ రావు తెలిపారు. కళాశాలలోని శివప్రసాద్, కౌశిక్,నితీష్ ఈరోజు కాజీపేట నుంచి బయలుదేరారని ఈ క్యాంపు 06 అక్టోబర్ నుండి 17 అక్టోబర్ వరకు బీహార్,జార?ండ్ ఎన్సీసీ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో వీరు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ప్రాంతాలు వేరైనా, బాషలు వేరైనా,భావాలు వేరైనా, మనందరం భారతీయులమని సమైక్య స్ఫూర్తిని నింపేదే ఏక్ భారత్ శ్రేష్ట భారత్ క్యాంప్ అని, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఈ ముగ్గురు క్యాడేట్స్ పాల్గొంటున్నారు అని ప్రిన్సిపాల్ తెలిపారు. మన యొక్క ఆచారకట్టు బాట్లు సంస్కృతి సాంప్రదాయాలను అక్కడి రాష్ట్ర ఆలా క్యాడే ట్స్ తో పాలుపంచుకోవడం. మన భాష మన సాంఘిక కట్టుబాట్లను వారికి తెలియజేయడం వారి భాష వారి సాంఘిక కట్టుబాట్లు ఆహారపు అలవాట్లు నేర్చుకోవడం ఈ క్యాంపులో ముఖ్యమైన దేశమని జాతి సమైక్యతకు చేయి చేయి కలిపి మనందరం భారతీయులమని సమైక్య భావాన్ని చాటడం ఉద్దేశం. ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ డైరెక్టర్ పరిధిలో ప్రతిభా కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు ప్రిన్సిపల్. మరియు అభినందించిన వారు కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ సెక్రెటరీ వినయ్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, అధ్యాపకులు, కాడేట్స్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## పట్నం చేరిన టికెట్ల పంచాయతీ

- **టికెట్ల కోసం సీనియర్ వర్సెస్ జూనియర్**



**బెల్లంపల్లి, అక్టోబర్ 4, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజక వర్గంలో ఎంపీపీ, జడ్పీటీసీ టికెట్ల పంచాయతీ పట్నానికి చేరింది. ఆశావాహులు అందరు వారి వారి అనుచరగనాన్ని వెంటేసు కొని పట్నం బయలుదేరారు. అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ నాకంటే నాకంటూ అని ఓవైపు సీనియర్లు, మరోవైపు జూనియర్లు టికెట్ల కోసం పట్టు వీడక పోవడంతో ఈ పంచాయతీ ఇలా తెగేది కాదని నియోజకవర్గ ఎంపీపీ, జడ్పీటీసీ ఆశావాహులు హైదరాబాద్ పయనమయ్యారు. అక్కడైతే అధిష్టానం మాట వినక తప్పని పరిస్థితి కావడంతో ఆశావహులందరిని హైదరాబాద్ రప్పించారు. ఇక్కడి నిర్ణయమే ఫైనల్ కావడంతో ఎవరు టికెట్ తో వస్తారని వారి వారి అనుచరులు ఆశగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర పార్టీ వ్యవహార ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సీనియర్లకే ప్రాధాన్యం అని పలుమార్లు ప్రకటించినప్పటికి ఆమె ఆదేశాలను పాటిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే.

## నేడు అమృత మంజరి-2 పుస్తక ఆవిష్కరణ




**నస్పూర్(జనంసాక్షి):** మన జ్యోతి ఆశ్రమ ఆధ్వర్యంలో నేడు నస్పూర్ కాలనీలో గోదావరి ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5 గంటలకు అమృత మంజరి భాగం-2 ఆధ్యాత్మిక పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని శనివారం రోజున నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. భవద్గీత అంతరార్థ ప్రబోధిక్ ఆవుల ముత్తయ్య, సభాధ్యక్షులుగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్,డిజిఎం ఏజెంట్ రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వాహకులు కలవేణి సమ్మయ్య, తిరుపతి,రవికుమార్, వివేకా నంద హరినాథ్ కృష్ణ, రాములు, రాజయ్య, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

## మండలం కేంద్రంలో రహదారి దయనీయ స్థితి ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు



**భీమదేవరపల్లి:అక్టోబర్04(జనం సాక్షి)** హనుమకొండ జిల్లాభీ మదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పూర్తిగా గుంతలతో నీళ్లు నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షం కారణంగా ఈ గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో రహదారి ప్రమాదాకారంగా మారింది.ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు తహశీల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే కీలక ఇదే రహదారిఈ మార్గంలో ప్రయాణిస్తూ ప్రజలుభయంతో వణుకుతున్నారు.మండల కేంద్రంలోనే రహదారి ఈ స్థితిలో ఉంటే గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో?అని.ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.ప్రజలు మండిపడుతూప్రతి రోజు ఇదే రహదారిపై అధికారులు పోతుంటారు .వస్తుంటారు.అయినా ఎందుకుఅధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.చిన్న చిన్న ప్రమాదాలు చోటు చేసుకుంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ కేంద్రంలోనే జిల్లా పరిషత్ హై స్కూల్ ఉండడంతో చిన్న పిల్లలు ఈ రహదారి మీద నడవడం అంటే ప్రాణాలను పణంగా పెట్టడమే అని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ప్రతి అడుగూ జాగ్రత్తగా వేస్తున్నారు. ఎప్పుడైనా జారి పడిపోవచ్చనే భయంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలు జిల్లా అధికారులను కోరుతూ మండల కేంద్రంలో ఉన్న ఈరహదారి మరమ్మత్తు పనులను తక్షణమే చేయించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.తక్షణమే జిల్లా అధికారులునిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి జెండాలను ఎగురవేస్తాం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి
### కాంగ్రెస్, బిఆర్ఎస్ ల నుండి పలువురు బిజెపిలో చేరిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 4 (జనం సాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి జెండాలను ఎగురవేస్తామనిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.మండలంలోని చెరువుకొమ్ము తండా, వాంకుడోత్ తండా, జరుపుల తండా, వాల్య తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు జరుపుల బాలు, లాలు, వాలు, చందూలాల్, నర్సు, తార్య, ఈర్య, బోడ రవీందర్, రమేష్, గణేష్, రాజేందర్, బోడ రాజేందర్, నవీన్ లతో పాటు మరికొందరు రాజీనామా చేసి పాల్తీయ శశీందర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ అధ్యక్షతన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి ఆయన బిజెపి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను సిద్ధం చేయడానికి సమగ్ర కార్యాచరణతో మండల స్టీరింగ్ కమిటీ పనిచేస్తుందన్నారు. కార్యకర్తలందరూ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు సిద్ధంగా ఉండాలని గత ప్రభుత్వ బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టి ముందుకు సాగాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో బిజెపి జెండాలను ఎగురవేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, అచ్చ దయాకర్, తాళ్లపెల్లి రాము, కొంకిస విఘ్నేష్, జూలూరి మనీష్, బానోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొనగా వృద్ధుడు మృతి



**భీమదేవరపల్లి:అక్టోబర్ 04(జనం సాక్షి)** గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వృద్ధుడు దుర్మరణం చెందిన ఘటన భీమదేవరపల్లి మండలం కొత్తపల్లిలో చోటుచేసుకుంది.ముల్కనూర్ ఎస్సై రాజు శనివారం తెలిపిన వివరాల ప్రకారం కోమటిపల్లి గ్రామానికి చెందిన వేల్పుల పోచయ్య (60) దసరా పండుగ సందర్భంగా తన బంధువులను కలిసేందుకు కొత్తపల్లికి వచ్చాడు.శుక్రవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తిరిగి కోమటిపల్లికి వెళ్తుండగా కొత్తపల్లి దుర్గమ్మగుడి సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టింది.దీంతో పోచయ్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపైకొత్తపల్లి గ్రామానికి చెందిన తన తమ్ముడు వేల్పుల సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఎస్సై తెలిపారు.

## నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి పై ఆరోపణలు సరికాదు



### ఎన్‌హెచ్ఆర్సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్

**చెన్నారావుపేట, అక్టోబర్ 4(జనం సాక్షి):** నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి పై ఆరోపణలు సరికాదని ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నర్సంపేట పట్టణంలో దసరా రోజున అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు బొడ్రాయి ఆవరణలో జరుగుతుండగా అక్కడికి పట్టణానికి సంబంధించిన ప్రజలందరూ వీక్షించడానికి రావడం జరిగిందన్నారు. అట్టి సమయములో ప్రజలను కంట్రోల్ చేసే క్రమంలో సిఐ తన విధి నిర్వహణలో భాగంగా ఇలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా బందోబస్తు నిర్వహించారన్నారు. రెప్పపాటు క్షణంలో పట్టణానికి చెందిన వ్యక్తి జంతుబలి చేయడం జరిగిందని ఇందులో సిఐ ప్రమేయం లేదన్నారు. దీనిని ఉద్దేశ పూర్వకంగా కొంతమంది రాజకీయ నాయకులు, కొంతమంది సంఘ పెద్దలు కావాలని సీఐ రఘుపతి రెడ్డి మీద ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రతి విషయాన్ని కొందరు తమ స్వార్థం కోసం రాజకీయం చేయడం సరికాదన్నారు.

## కాళేశ్వరంలో అటవీ శాఖా సి సి ఎఫ్ పూజలు



**కాళేశ్వరం , అక్టోబర్ 05,( జనం సాక్షి ).** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని కాళేశ్వరం అటవీ శాఖా సర్కిల్ సిసిఎఫ్ బి ప్రభాకర్ ( %l f s%) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు మర్యాద పూర్వక స్వాగతం పలికారు.ఆయన స్వామివారికి అభిషేకం చేసిన అనంతరం అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందించారు.

## పొయ్యి అవసరం లేకుండా అన్నం రెడీ



**ఆత్మకూర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** స్టవ్ వెలిగించాల్సిన పనిలేదు. పొయ్యి మీద ఉండా ల్సిన అవసరం కూడా లేదు. ఈ బియ్యాన్ని కేవలం నీళ్లలో వేసి కొంచెం సేపు పక్కన పెడితే చాలు. అన్నం రెడీ. ఇటువంటి మాయ బియ్యం గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? అయితే అటువంటి బియ్యం గురించి ఇప్పుడు నేను చెప్తాను మీరు వినండి. ఆ బియ్యం పేరు "బొకాసాలు" ఈ బియ్యాన్ని అస్సాం రాష్ట్రంలోని గిరిజన తెగ ప్రజలు ఎక్కువగా వాడుతుం టారు. సైనికులు కూడా వాడుతూ ఉంటారు. ఇటువంటి బియ్యం మాకు కూడా దొరికితే బాగుండు అనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం వినండి వివరాలు చెప్తాను. కరీంనగర్ జిల్లా శ్రీరాములు పల్లికి చెందినటువంటి శ్రీకాంత్ అనే రైతు అస్సాం తో పాటు తొమ్మిది రాష్ట్రాలు తిరిగి ఈ ధాన్యం గురించి తెలుసుకున్నాడు. అతడు ఇప్పుడు తన ఊరిలో ఈ ధాన్యాన్ని సాగు చేస్తున్నాడు. మన రాష్ట్రంలో ఉన్న అనేకమంది రైతులు అతని దగ్గరకు వెళ్లి, ఈ "బొకాసాలు" అనేటువంటి వరి ధాన్యం విత్తనాలు తెచ్చుకుంటున్నారు.ఈ బియ్యం వండుకోవడానికి స్టవ్ వెలిగించాల్సిన అవసరం లేదు. పొయ్యి మండించవలసిన అవసరం లేదు. ఈ బియ్యాన్ని చన్నీళ్లలో వేస్తే చల్లని అన్నం, వేడి నీళ్లలో వేస్తే వేడి అన్నం వెంటనే రెడీ అయిపోతుంది. ఇంకో కొసమె రుపేంటో తెలుసా .. ఈ అన్నంలో కూర కూడా వేసుకోవలసిన అవసరం లేదు. వట్టి అన్నమే తినొచ్చు.

## ఈత కల్లు మస్తుగున్నది... తాగుతాంటే మత్తు గున్నది

### కల్లు తాగిన కోతి



చెన్నారావుపేట, అక్టోబర్ 4 (జనం సాక్షి): ఈత కల్లు మస్తుగున్నది... నీ బాంచన్... తాగుతాంటే మత్తుగున్నది... అన్నట్లుగా ఓ కోతి ఈత చెట్టును ఎక్కి కల్లు తాగింది. ఈ సంఘటన మండలంలోని మగ్దుం పు రం గ్రామంలోని ఊర చెరువు కట్ట పై ఉన్న ఈత చెట్టును ఓ కోతి పైకి ఎక్కి దానికి అమర్చిన కుండ పై ఏం చక్కా కూర్చొని చెట్టుకు పారుతున్న ఈత కల్లును తాగుతూ కనిపించిన దృశ్యాలను జనం సాక్షి శనివారం క్లిక్ మనిపించింది.

## కుటుంబ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత మనపై వుంది

### క్రైమ్ ఏసీపీ సదయ్య



**వరంగల్ అక్టోబర్, 04(జనం సాక్షి)** కుటుంబ వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత మహిళా పోలీసులపై అధికారులపై వుందని క్రైం ఏసీపీ సదయ్య మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ కు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా క్రైం ఏసీపీ శనివారం రంగం పేట లోని వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్ 1 సందర్శించారు. తనిఖీల్లో భాగం స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించడం తో పాటు కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్ లను పరిశీలించడంతో పెండింగ్ కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో కేసులు, నిందితుల అరెస్ట్ సంబంధించిన వివరాలను స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సూర్యప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాఖపరమైన సమస్యలపై స్టేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య జరిగే గోడవలపై స్టేషన్ కు వచ్చే బాధితులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి భార్య భర్త మధ్య సఖ్యతను కుదర్చడమే మన లక్ష్యం పనిచేయాలని, అలాగే మహిళా బాధితులకు సరైన రీతిలో న్యాయం కూడా అందించాలని ఏసీపీ తెలియజేసారు.

## నేడు కాకా 96వ జయంతి: పోటాపోటీగా ఏర్పాట్లు



**బెల్లంపల్లి, అక్టోబర్ 4, (జనంసాక్షి)**కేంద్ర మాజీ మంత్రి, పేదల పెన్నిధి, గుడిసెల వెంకట స్వామి ఏ గడ్డం వెంకటస్వామి 96వ జయం తి వేడుకలు బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం పోటాపోటీగా జరగను న్నాయి. ఒకవైపు బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై అసమ్మతి ప్రకటించిన నాయకుడు మత్తమారి సూరిబాబు కాకా వెంకటస్వామి జయంతి వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కాకా జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించి తన అభిమానాన్ని చాటుకున్నారు. కాగా ఇదే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య మాత్రం కాకా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించనున్నామని కాంగ్రెస్ శ్రేణులు ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయోమయానికి గురికానున్నారు. కాగా రేపు సమ్మతి వర్గమా, అసమ్మతి వర్గమా కాకా జయంతి ఘనంగా చేస్తారో అని పట్టణ ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

# కాంగ్రెస్ నుంచి జెడ్పిటిసి రేసులో చెవుల యాదగిరి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 04 ( జనం సాక్షి ) :**కాంగ్రెస్ నుంచి జడ్పిటిసి రేసులో మండలంలోని కొత్త పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు చెవుల యాదగిరి ఉన్నట్లు ఆయనఅనుచరుల ద్వారా తెలిసింది. కొత్త పెల్లి గ్రామానికిచెందిన చెవుల యాదగిరి ఇంటర్మీడియ ట్ వరకు చదవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షుడిగా, మొదటి నుండి కాంగ్రెస్ లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ 1988 నుండి 1994 వరకు మొదటిసారి సర్పంచిగా, రెండవ సారి 2001 నుండి 2006 వరకు యాదగిరి భార్య యాదలక్ష్మి ఎంపీటీసీగా, యాదగిరి సర్పంచ్ గా, 2009 నుండి 2012 వరకు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 2013 నుండి 2018 వరకు సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేయడం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి పార్టీలో ఉంటూ సీనియర్ నాయ కుడిగా మండలంలోని అన్ని గ్రామాల్లో సుపరిచితుడు గా నిలిచాడు. కాంగ్రెస్ అధిష్టానం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీనియర్ నాయకుడైన చెవుల యాదగిరికి జెడ్పిటిసి టికెట్ ఇస్తే పాత కొత్త అనే తేడా లేకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,ప్రజ లుఅందరూ కలిసి అన్నిగ్రామాల్లో పరిచయంఉన్న చెవులయాదగిరి ని గెలిపించు కోవడం సులభతరం అవుతుందని, ప్రజలు, ఆయన అనుచరులు చెప్పుకుం టున్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్థానిక సంస్థల ఎన్నిక ల్లో జడ్పిటిసిగా సీనియర్ నాయకులకు అవకాశం ఇస్తారా, యువ నాయకత్వానికి అవకాశం ఇస్తారా వేచి చూడాల్సిందే.

# రసాయానిక ఎరువులను అతిగా వాడొద్దు



**పాలకుర్తి, అక్టోబర్ 04(జనం సాక్షి)** రైతులు రసాయానిక ఎరువులను అతిగా వాడొద్దని. కేంద్ర సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైద రాబాద్ ఇంచార్జీ (సీఐపీఎంసీ) సునీత అన్నారు. శనివారం మం డల కేంద్రంలోని రైతు వేదికలో రెండు రోజుల పాటు సమగ్ర సస్యరక్షణపై రైతులకు అగాహన కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా సునీత హాజరై మాట్లాడుతూ వ్యవసాయంలో పంట మార్పిడితో దిగుబడి అధికంగా వస్తుందని అన్నారు. అదే విధంగా విత్తన శుద్ధితో అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పత్తి పంటలో గులాబి రంగు పురుగు నివారణకు పాటించాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలను చెప్పకుండా తీసుకోవాలని అన్నారు. పురుగు మందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు. క్షేత్రాల్లో లింగాకర్షక బుటలు ఏర్పాటు చేసి వాటి వాడకాన్ని కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రెడ్డి, ఉదయ్ శంకర్, బసవన్న, ఏడీఏ పరుశరాం. మండల వ్యవసాయాధికారి శరత్ చంద్ర. ఏఈవో రాధిక రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం



**పాలకుర్తి అక్టోబర్ 04 (జనం సాక్షి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వావిలాల, కొండాపురం ఎంపీటీసీ ఏరియా పరిధిలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాపాక సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులే నేడు కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి. ఐలమ్మ మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల- భాస్కర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, గంగు కృష్ణమూర్తి. గడ్డం యాక సోమయ్య. కారు పోతుల శ్రీనివాస్, మండల పార్టీ సమన్వయకర్త ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి. వీరమనేని యా కాంతరావు. పులి గణేష్. ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కోల వేణు. ప్రభాకర్. మంగ అంజయ్య , బాలాజీ,వెంకన్న.లావుడియా భాస్కర్. ఎండి మదర్. జలగం కుమార్. గుగులోతు కిషన్. హరిలాల్. తదితరులు ఉన్నారు.

# దుర్గామాత చీర వేలంపాటలో అత్యధిక ధర



**మహబూబాబాద్ బ్యూరో , అక్టోబర్ 04 (జనం సాక్షి):**మహబూబాబాద్ పట్టణం లోని మూడుకోట్లు సెంటర్ వద్ద జై భవాని యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో దుర్గామాత అమ్మవారి మహా లక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారి చీరె ను యూత్ కమిటీ సభ్యులు వేలం పాట వేశారు.ఈ వేలం పాటలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్- ధనలక్ష్మి దంపతులు 2,50.002/- రూపాయలకు కైవసం చేసుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలో తొలిసారి చీర వేలంపాటలో భారీ ధర పలకడం జిల్లాలో ఇదే మొదటి సరి అని కమిటీ సభ్యులు తెలిపారు.

# మండల టాపర్‌కు నగదు ప్రోత్సాహం

**పాలకుర్తి, అక్టోబర్ 04(జనంసాక్షి)**మండలంలోని గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2024-2025 సంవత్సరం లో పదవ తరగతి లో 561 అత్యధిక మార్కులతో మండల స్థాయిలో కూడా టాపర్ గా నిలిచిన మాచెర్ల శ్రీజకు రూ. 5 వేలు, ద్వితీయ స్థానంలో పాఠశాల స్థాయిలో 512 మార్కులతో నిలిచిన మధుకర్ కు రూ. 3 వేల నగదును డాక్టర్ చుక్కా రామయ్య ట్రస్టు చైర్మన్ మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ సర్కార్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తే చదువులో మందంజలో ఉంటారని అన్నారు. వచ్చే ఏడాది కూడా పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కూడా ప్రోత్సాహకంగా నగదును అందచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యాకలక్ష్మీ, నిర్మల, చంద్రమోహన్, ఫాతీమా, రమేష్ బాబు, శ్రీనివాస్, పద్మ, నజియా,రాణి, యాదగిరి, భాస్కర్, కుమార్ ఉన్నారు.

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్




**నిర్మల్ బ్యూరో, అక్టోబర్04(,జనంసాక్షి)** హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని వనవాసి కల్యాణ పరిషత్ తెలంగాణ ప్రాంత కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్ రావు దేశ్ పాండే పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్. బంగల్ పేట్ బస్తి ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్త వెంకటేశ్వర్ రావు దేశ్పాండే ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, వివిధ రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కొర్తికంటి లింగన్న మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవాహ కిన్నెర్ల రవి,మైసర్ల రమణ,సాధం అరవింద్, పి. కృష్ణ, విలాస్, మంద పవన్, సుదర్శన్ చారి, శ్రీను, సాయి, మురళి తదితరులు పాలుగొన్నారు.

## వ్యవసాయ అధికారులకు కాపాస్ కిసాన్ ఆప్ పై శిక్షణ కార్యక్రమం




**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 04 (జనం సాక్షి)** శనివారం ఉదయం మొదటి సెషన్ 10:30 కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ హనుమకొండ నందు వరంగల్ , హనుమకొండ మరియు ములుగు జిల్లాలకు సంబంధించిన అగ్రికల్చర్ అధికారులతో కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ మరియు కౌలు రైతుల రిజిస్ట్రేషన్ పై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనైనది.ఇట్టి సమావేశమునకు ముఖ్య అతిథిగా వి. శ్రీనివాస్ ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్‌సం చాల కులు వరంగల్ పాల్గొనడం జరిగినది.ఒండవ సెషన్ మ.2.30 నిమిషములకు జనగామ, మహబూబాబాద్ మరియు భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన, డి.యం.ఓ లు, డీపీవో లు, ఏడి, ఏవో, మరియు ఏఈవోలు మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో యంఏవో , ఏఈవోలు అడిగిన ప్రశ్నలకు సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు వారు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేయడం జరిగినది.మరియు పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలని తెలిపినారు.

## మహేశ్వరం హైస్కూల్లో దొంగల బీభత్సం




**నర్సంపేట, అక్టోబర్ 4 (జనం సాక్షి):**నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల శుక్రవారం రాత్రి దోపిడీ దొంగలు కంప్యూటర్లు బ్యాటరీలను దొంగిలించుకొని పోయారు..దసరా పండుగ సందర్భంగా గత 12 రోజులుగా పాఠశాలలకు సెలవు రావడంతో నర్సంపేట లోని పలు పాఠశాలలో దొంగలు యదేచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత మూడు రోజుల క్రితం కానాపురం మండలంలోని అశోక్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో దొంగతనం జరిగింది. దోపిడీ దొంగలు పాఠశాలల మీద విలువైన కంప్యూటర్ పరికరాలు బ్యాటరీలను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు శుక్రవారం రాత్రి దోపిడీ దొంగలు కంప్యూటర్లు ఎత్తుకపోవడంతో సమీప తరగతి గదిలో కూడా ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. కంప్యూటర్ గదిలోని పరికరాలను కూడా తీసుకువెళ్లారు. రాత్రి వేళల్లో దొంగల బీభత్సం ఆకతాయిలా ఆగడాలు మద్యం సేవించడం, వంటి వికృత చేష్టలు చేస్తున్న దొంగల ఆగడాలు అడ్డుకట్ట లేకుండా పోయింది. స్థానిక గ్రామస్తులు పోలీసు అధికారులు చొరవ తీసుకుని దొంగతనాలను అరికట్టి దొంగల నుండి సొత్తును రికవరీ చేయాలని కోరుతున్నారు.

# బాకీ కార్డుతో బిఆర్ఎస్ నాయకుల నిరసన

**ఖానాపురం, అక్టోబర్ 4 (జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ ఖానాపురం మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. శనివారం కానాపురం మండల కేంద్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ కాంగ్రెస్ "బాకీ కార్డును" ప్రజలకు పంచుతూ నిరసన వ్యక్తం చేసినారు. కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల కాలంలో రైతులకు తెలంగాణ ప్రజానీకానికి బాకీ పడ్డ రూపాయలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల ఎన్నికల కన్వీనర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుగులోతు రామస్వామి నాయక్



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 420 హామీలతో ప్రజలను నమ్మించి ప్రజల గద్దెనెక్కిందని అన్నారు.నేడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. 24 నెలల కాంగ్రెస్ పాలనలో హామీలు అమలు చేయకుండా ఒక్క హామీ అమలు చేయకుండా సబ్బండ వర్గాలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు యూరియా అందించాలని చేతగానితనంలో ఉండడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బకాయి పట్టదని దీనిని నెరవేర్చి స్థానిక ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ స్థానిక ఎన్నికల్లో ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు క్లస్టర్ ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజనులం రాజ్యాధికారం సాధించుకోవాలి

- పొన్నం భిక్షపతి గౌడ్ పిలుపు

**టేకుమట్ల అక్టోబర్ 04 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థగత ఎన్నికల దృష్ట్యా బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని స్థానాలకు గ్రామ వార్డు సభ్యులు గ్రామ సర్పంచులు అలాగే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల బరిలో బీఎస్పీ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటా రాని రిజర్వేషన్ల దామాషా ప్రకారం బీసీ ఎస్ సి ఎస్ టీ మైనార్టీలకు సీట్లను కేటాయించి పోటీ చేయబోతున్నామని అగ్రవర్ణాల రాజకీయ కుట్రలను పసిగట్టి వారిని ప్రజల్లో ఎండకడతామని రాజ్యాధికారం ప్రాముఖ్యతను తెలియజేసేలా ఇంటింటికి ప్రచారాన్ని తీసుకెళ్తామని రాష్ట్రంలో 92 శాతం ఉన్న బహుజనులను రాజ్యాధికార పీఠం మీద కూర్చోబెట్టడమే లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీ పనిచేస్తుందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా రాజ్యాధికారమే అణచివేయబడ్డ బహుజన కులాలకు విముక్తి కలిగిస్తుందని సమాజం యొక్క మార్పు కోరుకునే వారందరూ ఏకతాటిపైకి రావాలని ఎన్నికలలో పోటీ చేయకపోతే మన ఆస్తిత్వాన్ని కోల్పోయి అణచివేతకు గురైతామని కాబట్టి ఈ ఎన్నికలను మన భవిష్యత్తుగా భావించాలన్నారు.



## వరిలో సుడిదోమ నివారణపై అవగాహన

**నిర్మల్ రూరల్, అక్టోబర్ 4(జనం సాక్షి)** : నిర్మల్ గ్రామీణ మండలం తల్వేద గ్రామ శివారులోని పంట పొలాలలో వరిలో సుడిదోమ నివారణ పై శనివారం రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ విస్తరణ అధికారి అంబాజీ మాట్లాడుతూ వరి పంటలో సుడిదోమ ఉధృతి గమనించి రైతులకు సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.వీటి నివారణకు వరి పంటలో వేయాల్సిన మందులను వివరించడం జరిగిందని తెలిపారు.మరింత సమాచారం కోసం రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గ్రామస్తులు

**టేకుమట్ల అక్టోబర్ 04 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలం గ్రామానికి చెందిన సాద ఓదెలు ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే సాధ ఓదెలు కుటుంబానికి అండగా ఉంటామని ముందుకు వచ్చి గ్రామ ప్రజల సహకారంతో 105117/- రూపాయలను వారి కుటుంబానికి అందజేసి గ్రామస్తులందరూ మాట్లాడు మృతుని కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ గ్రామస్తులందరము అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో తోట గట్టయ్య పోతనవేన ఐలయ్య తోట మహేందర్ తోట సాగర్ ఆబ్బె0గుల రమేష్ కూచన రవీందర్ పుట్ట నరేష్ అంతనగిరి రమేష్ ముత్యాల రవిందర్ పెద్దోజు రమలి ణాచారి దానవేన ఐలయ్య బండి కొమురయ్య సదా రఘు చిలుక రమేష్ సాద రమేష్ మధునయ్య సుధాకర్ పెద్దోజు కార్తిక్ మూడెడ్ల శ్రీను దానవేని ఓదెలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

**కాటారం అక్టోబర్ 4 (జనంసాక్షి)** : కాటారం గ్రామపంచాయతీ పరిధిలో పంతకాని వినయ్, తోట చంద్రయ్య, మాచర్ల మల్లేష్ ఇటివల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి నటువంటి తోట శేఖర్ కాల్ ఫ్రాక్చర్ కాగా వారిని పరామర్శించారు. తోట రవి ఇటివల ఇసుక లారీ ప్రమాదం లో రెండు కాళు ల్లు కోల్పోగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు ఉన్నారు. ఆయన వెంట జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, రామీల కిరణ్, తోట జనార్ధన్, ఊర వెంకటేశ్వరరావు, పంతకాని సడవలి, కొండ గొర్ల వెంకటస్వామి, బసాని రవి, తైనేని సతీష్, నరివెద్ది శ్రీనివాస్, వంగల రాజేందర్, చీమల వంశీ, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న వస్తువులను అందించిన కురవి పోలీసులు

**కురవి,అక్టోబర్ 04(జనం సాక్షి):** వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ సహనా బేగం, తన ఇద్దరు మానవరాళ్లతో కలిసి మహబూబాబాద్ కి వచ్చి కురవి గేట్ వద్ద ఆటో ఎక్కి బేతోల్ స్టేజి లో దిగి తన చెల్లి ఇంటికి వెల్లగా ఆమె తన బ్యాగ్ ని ఆటో లో మర్చిపోయిన విషయం గుర్తు వచ్చి వెంటనే బాధితురాలు కురవి పోలీస్ స్టేషన్ కి రాగ స్పందించిన రెండవ ఎస్సై జయకుమార్, మహిళ కానిస్టేబుల్ అనిత, కానిస్టేబుల్ రమేష్ లు సాంకేతికత ఆధారంతో ఆటో మరిపెడ వైపు వెళ్తుంది అని తెలుసుకొని బాధితురాలిని పోలీస్ వాహనం లో ఎక్కించుకొని పురుషోత్తమయగూడెం వద్ద ఆటో ట్రేస్ చేసి ఆటో చెక్ చేయగా బ్యాగ్ దొరకడం తో పాటు బ్యాగ్ లో ఉండాల్సిన తులం బంగారం, రెండు స్మార్ట్ సెల్ ఫోన్స్ వున్నవి. కురవి పోలీస్ స్పందించిన తీరు తో ఆమె కన్నీటి పర్యాంతమయ్యారు. ఆమె వస్తువులు ఆమెకి దక్కడం తో సంతోషంతో పోలీస్ వారికీ కృత్షతలు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ జాయింట్ సీక్రెటరీగా అన్నెపు కుమార్

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 04 ( జనం సాక్షి )** : తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ జాయింట్ సీక్రెటరీ గా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు కు చెందిన అన్నెపు కుమార్ నియ మితులయ్యారు.అక్టోబర్ 23 తేదిన మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పట్టణంలోషూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, జనరల్ సీక్రెటరీ ఐలయ్య ఆధ్వర్యంలో జరిగినటువంటి స్టేట్ జనరల్ బాడీ మీటింగ్,నూతన కమిటీ ఎన్నికకోసం ముఖ్యఅతిధిగా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఇండియా సీక్రెటరీ జీత్రత్ త్రోమర్ సమక్షమ్మలో నూతన కమిటీని ఎన్నుకో వడం జరిగింది. ఈ నూతన కమిటీలో తనను నమ్మి రాష్ట్ర జాయింట్ సీక్రెటరీగా ఎన్నుకోవడం పై రాష్ట్ర కమిటీకి అన్నెపు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. షూటింగ్ బాల్ ను రానున్న రోజుల్లో రాష్ట్ర జాతీయలో ముందుకు తీసుకుపోతనని తెలిపారు.



## అదుపులోకి మద్యం విక్రేత

**ఆత్మకూరు, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** ఆత్మకూర్ పోలీసులు లైసెన్స్ లేకుండా బెల్ట్ షాప్గా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు శనివారం రాత్రి రఘు (40) అనే వ్యక్తిని పట్టుకుని దర్యాప్తు ప్రారంభించారు. రఘు వద్ద నుండి ఎంసీ డెవిల్స్, ఇంపరియల్ బ్లూ, ఆఫీసర్ ఛాయ్స్, రాయల్ స్టాగ్, రాయల్ గ్రీన్ బ్రాండ్లలో 10 బాటిల్స్ మద్యం, మొత్తం రూ. 9,400/- విలువ స్వాధీనం చేశారు. ఈ ఘటనపై క్రైం నం. 171/2025, విభాగం 34(%ఖు%) టిఎస్ ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారు. ఆత్మకూర్ పోలీస్స్టేషన్ సిబ్బంది, నియమవిరుద్ధ మద్యం వ్యాపారాలను అడ్డుకోవడం, చట్టాన్ని కఠినంగా అమలు చేయడం కోసం వారు కట్టుబడుతున్నారని తెలిపారు.



## అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి

**టేకుమట్ల అక్టోబర్ 04 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలో దుబ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్ రావు తల్లి సుగుణమ్మ అనారోగ్యం తో మరణించగా వారి అంతిమ యాత్ర లో భూపాల పల్లి మాజీ శాసనసభ్యులు శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డితో మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. మండలంలో ని రామకిష్టాపూర్ టి గ్రామంలోని బందెల వెంకటేష్ బందెల రాజేందర్ తల్లి సమ్మక్క అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియ జేసి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, స్థానిక మాజీ ఎంపీటీసీ ఆది రఘు, ముఖ్య నాయకులు బందెల నరేష్, కొలిపాక రాజయ్య, ఉద్దమారి మహేష్, పోతన వేణి ఐలయ్య, ఒరుగంటి సధాకర్ మారం లింగారెడ్డి, నానవేణి కుమార్, రవీందర్, శంకర్, రాజు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాటారం మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా మానెం రాజబాబు

**కాటారం అక్టోబర్ 4 (జనంసాక్షి):** మంథని నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు కాటారం మండలంలోని గారేపల్లి గ్రామానికి చెందిన మానేం రాజబాబు ు కాటారం మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించారు. ఈ నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## రిజర్వేషన్ కల్పించండి సారూ...

రఘునాథపల్లి, అక్టోబర్ 4(జనంసాక్షి ): జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడంతో స్థానిక పోరులో ముందజంలో ఉందామనుకున్నా ఎస్సీలకు సర్పంచ్, వార్డ్ మెంబర్ ఆశావాహులకు రిజర్వేషన్ లు షాక్ కి గురిచేశాయి. 2001 జనాభా లెక్కల ప్రకారం 480 ఓట్లు ఎస్సీ కులస్తులు ఉండగా ఇందులోని 400 ఓట్లు కొందరి తప్పిదం వల్ల బీసీ కులంలో చూపించడంతో కోడూరు గ్రామ ఎస్సీలకు దాదాపు 40 సంవత్సరాలుగా రిజర్వేషన్ కలిసి రావడంలేదు ఇందుకు గాను కోడూరు గ్రామ ప్రజలు పార్టీ లకు, కులాలకు అతీతంగా ఎమ్మార్వో , ఎంపీడీవో అధికారులను కలిసి చట్ట పరమైన సవరణలు చేసి ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యడ మల్లేశం గ్రామ పెద్దలు శాగంటి సోమయ్య ,బండ దేవదానం , శాగంటి పెద్ద సోమయ్య ,కట్కూరియాదగిరి ,జీడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూర్‌లో ముస్లింల గంధం ఉత్సవాలు



**తిమ్మాపూర్ అక్టోబర్ 4 (జనంసాక్షి):**తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లో ముస్లిం సోదరుడు మహమ్మద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో హజ్రత్ గౌస్ ఏ–అదామ్స్ చిల్లా దర్గా వద్ద గంధం పండుగ ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని హుస్సానగర్ సాదిక్ అలీ ఇంటి నుండి గంధం, సుగంధ ద్రవ్యాలను తీసుకొని ఊరేగింపుగా దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ మేహారాజ్, మహమ్మద్ కాజా, మహమ్మద్ టిప్పు సుల్తాన్, మహమ్మద్ గౌస్ అలీ, మహమ్మద్ గౌస్ పాషా, మహమ్మద్ గౌస్ ఆజాంలు ముస్లింల ప్రతీక అయినా జెండాను ఎత్తారు. ఈ ఉత్సవాలను 25సం.లుగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు వారుతెలియజేశారు. ఈ కార్యక్రమములో చిన్నారులు యువకులు అదికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



**రాయికల్ అక్టోబర్ 04 (జనం సాక్షి ):**అల్లిపూర్ గ్రామంలో శనివారం రోజున అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబంాలు తెలంగాణ ఆడ బిడ్డల పండుగ బతుకమ్మ ప్రపంచంలో ఎక్కడ మహిళలకంటూ ప్రత్యేక పండుగ లేదు. తీరొక్క పువ్వును తీసుకొచ్చి అందంగా బతుకమ్మ పేర్చి ఆడపడుచులు ఆడి పాడే వేడుక ఇది. ఎంగిలి పూలతో మొదలయ్యే బతుకమ్మ సంబరం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తోంది. శనివారం రోజున రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా నేలపై పూల సింగిడి విరిసింది. తీరొక్క చెట్టుకు పూసిన పూలతో అక్కాచెల్లెళ్లు పేర్చిన బతుకమ్మలతో వాకిళ్లు కొత్త శోభను సంతరించుకున్నాయి. ఆడబిడ్డల బతుకమ్మ ఆటతో గ్రామంలోని వివిధ వాడలు సందడిగా మారాయి. మహిళలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. 9 రోజులు కొలిచిన గౌరమ్మను రాత్రివేళ కోణమ్మ చెరువు నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం పసుపు గంధాలు పూసుకుని మహిళలు సత్తిపిండి వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. గంటలకు ఓకే, పువ్వేసి చందమామ అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడి ఆడపడుచులు వారి యొక్క భక్తిని చాటుకున్నారు. బతుకమ్మకు నివేదించిన ప్రసాదాన్ని పంచుకున్నారు. చెరువు అంత పూలవనంగా మారింది. అనంతరం పసుపు కుంకుమలు వారు తెచ్చిన సత్తిపిండిలను ఒకరికొకరు పంచుకున్నారు. వచ్చే సంవత్సరం మళ్లీ రావే బతుకమ్మ అని పాటలు పాడుతూ ఉత్సవాలు నిర్వహించారు.

# గాంధారిలో అమ్మవారికి వైభవంగా శోభయాత్ర

## ఘనంగా అమ్మవారికి అలంకరణ



**గాంధారి అక్టోబర్4 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో దుర్గామాత నిమజ్జన మహోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. మహిళలు ఏకరకమైన సంప్రదాయ దుస్తులు ధరించి అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇవ్వగా శ్రీ నవ దుర్గా సేన, దుర్గా నగర్ కాలనీ, శ్రీరామ నగర్ కాలనీ, ఉత్సవాల వాతావరణం నెలకొంది భజనలతో మంగళవాయిద్యాల నాదంతో ఊరంతా మారుమ్రోగింది. 11 రోజుల నిత్య పూజలు, అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు, జయజయధ్వానాలతో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేసి భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ వేడుకలో భవాని అమ్మవారి స్వాములు, యువత, మహిళలు, చిన్నారులు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని విన్యాసాలు,భాజాభజంత్రీతోఆనందోత్సవాలతో భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

# నేడు కాక వెంకటస్వామి 96వ జయంతి



**గోదావరిఖని, జనంసాక్షి :**కేంద్ర కార్మిక శాఖ మాజీ మంత్రి, పెద్దపల్లి మాజీ ఎంపీ దళిత వర్గాల స్ఫూర్తి ప్రదాత కాకా,జీ, వెంకటస్వామి, 96వ జయంతిని ఆదివారం గోదావరిఖని పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ నాయకులు తెలిపారు, గోదావరిఖని పట్టణంలోనిసింగరేణి ఆర్జీవన్ జిఎం ఆఫీస్ సమీపానగల జి ,వెంకట స్వామి విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బొంకూరి మధు,, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ కాంపల్లి సతీష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ లు తెలిపారు, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్,భవన నిర్మాణ కమిటీ, ఇతర దళిత సంఘాల నాయకులు హాజరై కాక జి వెంకటస్వామికి ఘన నివాళులర్పించవలసిందిగా కోరారు.

# కారు ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

**కోనరావుపేట(జనంసాక్షి):** మండలంలోని వట్టిమల్ల గొల్లపెల్లి గ్రామంలో బండ రవి (46)కి చెందిన కారును ఈ నెల 2న రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన మెడుదుల కార్తీక్ ధ్వంసం చేశారు. ఈ విషయమై రవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తులను గాని ప్రైవేట్ ఆస్తులను గాని ధ్వంసం చేసి నష్టపరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఉత్సాహంగా..ఉల్లాసంగా

## కాకతీయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హుజురాబాద్, అక్టోబర్ 4 (జనం సాక్షి) :**హుజురాబాద్ మండలం చిన్న పాపయ్యపల్లెసమీపంలో గల సువర్ణ ఫంక్షన్ హాల్ లో 2013- 14 బ్యాచ్ కాకతీయ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బద్దుల రాజ్ కుమార్ మాట్లాడుతూ..పూర్వ విద్యార్థుల కృషి వల్ల విద్య సంస్థ ప్రతిష్ట పెరుగుతుందని పేర్కొన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులకు మార్గదర్శక త్వం ఇచ్చారు. గురువుల సేవలను గుర్తు చేసుకుంటూ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంగళరావు రాంబాబు, ఉపాధ్యాయులు పోగుల రాజయ్య, అజ్మత్ అలీ, బండారి రమేష్, శ్రీపతి కిరణ్, తిరుపతి విద్యార్థులు మూదం మానస, పవన్, భరత్, సంతోష్ ,జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్నఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గంభీరావుపేట అక్టోబర్04 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదివారం ఉదయం కో లమద్ది గ్రామానికి చెందినభూపతి మధుసూదన్, తండ్రి గంగయ్య, 34 సంవత్సరాలు ఇతడు నర్మల వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన ట్రాక్టర్లు లో ఇసుక నింపుకొని కోలమద్ది గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా పెట్రోలింగ్ లో పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకురాగా ఇసుక ట్రాక్టర్ అని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు

# ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వార కళ్యాణం

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 04 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని శ్రీ స్వామివారి వారకల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ గ్రామా లనుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజ శేఖర్, గణగోని రమేశ్, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరింటెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చ కుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెం ట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజ శేఖర్, అన్నప్రసాద దాతలు: రమేష్ –శారద,శ్రీధర్ –పద్మావతి వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



# మహిళా పిల్లలతో అదృశ్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండలం ఈసాయిపేట గ్రామానికి చెందిన పల్లికొండ అనిత, 30 నిన్న సాయంత్రం తన ఇంట్లో భర్తతో గొడవ పెట్టుకుని తన కూతురు పల్లికొండ వర్షిత, 13 మరియు తన కొడుకు పల్లికొండ శ్రీ వర్షిత్, 7 లను తీసుకుని ఇంట్లో నుండి ఎటో వెళ్లిపోయింది అని తన భర్త ఐన పల్లికొండ మహేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేస్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగినది. వీరి ఆచూకీ గురించి ఎవరికైనా తెలిసినట్లయితే ఈ క్రింది నెంబర్ కి కాల్ చేసి చెప్పగలరు%SI% మాచారెడ్డి: 8712686151

# గాంధారి వస్తున్న హరీష్ రావు

**సదాశివ నగర్ అక్టోబర్ 4 (జనం సాక్షి)**రేపే అనగా తేది:05-10-2025 ఆదివారం రోజున ఎల్లారెడ్డి నియోజకవర్గ గాంధారి మండల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేయుచున్న శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు. మధ్యాహ్నం గాంధారి సొసైటీ నుండి హరేలే గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ తో స్వాగతం పరుకుతామని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు తెలిపారు. సభ ప్రాంగణం హరారే గార్డెన్ గాంధారి మండల కేంద్రం. ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని మండలాల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులైన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మహబూబాబాద్ ,అక్టోబర్ 04 (జనం సాక్షి):**అనంతారం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని అన్నారు.
మహబూబాబాద్ పట్టణ శివారు అనంతారం ప్రాథమిక పాఠశాలలో 2004-05 సంవత్సరంలో 5వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి అనిత అధ్యక్షతన పూర్వ విద్యార్థిని కాడెం సింధు సారథ్యంలో ఘనంగా జరిగింది. 2005లో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్ నాయక్ నీ ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారు హెచ్ఎం గా నాడు విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ అభివృద్ధికి అనేక సామాజిక కార్యక్రమాలు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి అనేక సేవలు అందించిన వారికి మరియు ప్రస్తుతం ఉన్న హెచ్ఎం జి అనితకి, రత్న కుమారిని ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరూ కలిసి గురువులను గుర్తుంచుకొని ఘనంగా సత్కరించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గని మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు



**భూపాలపల్లి, అక్టోబర్ 4 (జనం సాక్షి):**భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ కు గని ఏ ఎల్ పి గని నుండి ప్రమోషన్ మీద బదిలీపై వచ్చిన మేనేజర్ మాచర్ల రమేష్ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ తరపున ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ యు కుమారస్వామి, టి శ్రీనివాస్, ఈ శ్రీకాంత్ రెడ్డి, ఏ అఖిల్ కుమార్, ఏం సదయ్య, జి స్వామి, అశోక్ పి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.